

స్వామిచిత్రానంద

"ఆ నెక్లెస్ తియ్యొద్దు."

"... ...."

"ఏం వినబడలేదా?" అని అరిచింది భవానీ - ఇవతల గదిలో అద్దం ముందు నిలబడి - చీర చెంగులు బొడ్డులో దోపుకుంటూ.

నెక్లెస పెట్టెతో సహా తీసి, గోద్రెజ్ తలుపు మూసి బయటకు కదిలాడు శంకరం, అతని ఎదురుగా వచ్చింది భవానీ

"ఎన్నిసార్లు చెప్పాలి మీకు?.... వారం రోజుల్నించీ యిదేపాట పాడుతున్నా - నా నెక్లెసు పట్టుకెళ్లడానికి వీల్లేదు."

"వారం రోజుల్నించీ నేనూ చెబుతున్నా- బిల్లు పాసై డబ్బు చేతికిరాగానే నీ నెక్లెసు విడిపించి నీకిస్తాను రెండు వేలు ఈ మధ్యాహ్నం లోపల బ్యాంకిలో కట్టాలి. వారం రోజుల్నించీ ఓ చెక్కుని ఆపుచేసి వుంచాను. ఆచెక్కు తిరిగి వెళ్లిందంటే, మనపరువు దక్కదు." అని ఎంతో నచ్చచెప్పాలని ప్రయత్నించాడు శంకరం.

"ఈ నెక్లెసు పెట్టుకుని మా మహిళా మండలి యునివర్సిటీకి వెళ్లకపోతే నా

పరువూ దక్కదు-" అంది మొహం అటెటో తిప్పేసుకుని.

"ఇన్నాళ్లూ అన్నీ పెట్టుకు వెళ్లావుగా? ఇవాళ లేకపోతే, నిన్ను నిలబెట్టి ఆరా తీస్తారా మీ మహిళా మండలి సభ్యులు?"

"అదంతా నాకనవసరం నేనివ్వనన్నాను అంతే-"

"ఏం? ఎందుకని?" అని రెట్టించాడు శంకరం.

"ఎందుకేమిటి? వ్యాపారంలో నష్టం, నష్టం అంటూ- డబ్బు చేతికందగానే సర్దుబాటు చేస్తానని పట్టుకెళ్లినవి చాలు- నన్ను నా పిల్లల్ని ఇలా బతకనీండి-"

(అ)గమ్యం



"అంటే-?"

"అంటే అర్థం కాలేదా? ఇకనించీ మీబతుకు మీది నాబతుకు నాది." అంది చాలా నిష్కర్షగా-

"నోర్ముయ్-" అంటూ చెయ్యెత్తాడు శంకరం.

"ఏం కొడతారా? కొట్టండి ..నా బతుక్కి అదొక్కటే తక్కువ....ఇంత బతుకూ బతికి, మీచేత తన్నులు తినలేను. పొండి మీరు మీ నగలూ నెత్తి

నెట్టుకుని వూరేగండి-" అంటూ మెడలో మంగళ సూత్రం విసిరేసింది.

"ఇకనుంచీ నాకు మొగుడు లేడను కుంటాడు. నాకు అక్క, అమ్మ వున్నారు. వాళ్ల దగ్గరుంటాను- లేదా, లేదా, వుద్యోగం వెతుక్కుంటాను నేనూ నా పిల్ల బతకలేక పోం-పొండి" అంటూ బొట్టు చెరిపేసుకుని గదిలోకి వెళ్ళింది భవాని.

"బొట్టు ఎందుకు చెరుపుకుంటావ్? నే రాకముందునుంచీ వున్నదేగా? ఇంక... ఈ మంగళసూత్రంలో ఈ ఒక్కటీ మాత్రం నాది-నానుతాడు రెండోదీ నీదే- నీదగ్గరే వుంచుకో-" అని గదిలో మంచంమీద పెట్టేశాడు పెట్టె పక్కన.

పెట్టెలో తన బట్టలు సర్దుకుని మంగళసూత్రం అందులో పడేసుకుని గబగబా బయటకు వచ్చేసింది భవానీ. గది గుమ్మం చాటునించి బెరుకు బెరుకుగా చూస్తున్న పాపను లాక్కు వచ్చింది. చరచరా మేడ దిగి వెళ్లి పోతోంది శంకరం అలాగే మంచం మీద వాలిపోయాడు. తలకింద చేతులు పెట్టుకుని ఏదో ఆలోచిస్తున్నాడు.

భవానీకి యిలా కోపం రావడం మామూలే- అలిగి అమ్మదగ్గరకు వెళ్లి పోవడమూ మామూలే- ఈ పదేళ్ళ కాపురంలోనూ కనీసం పదిసార్లయినా వెళ్ళివుంటుంది. కాని ఇవాళ వెళ్లినన్నట్టుగా ఎప్పుడూ లేదు. ఇంతకాలం తన సుఖాన్ని ఆమెకు పంచాడు అతని సంపాదన ఆమెకు యిచ్చాడు. ప్రస్తుతం వ్యాపారంలో ఒడుదుడుకులు వచ్చాయి. కాస్త తట్టుకుని ధైర్యంగా నిలబడాలి. కాని, ఆమె అలా చెయ్యలేదు. ఎందుకు యింత నిర్లక్ష్యంగా వెళ్ళిపోయింది? ఇది ఆమెకు పుట్టిన బుద్ధి కాదు. ఎవరైనా చెప్పిపెట్టారా? ఏమో!

"అమ్మా భవానీ" అంటూ కింద వాటా పిన్నిగారు ఓ గరిటె పుచ్చుకుని వచ్చింది. ఆమెవంక ప్రశ్నార్థకంగా చూశాడు శంకరం.

"కాఫీ పొడి కాస్త వుంటే" అంటూ నసిగింది ఆమె.

ఆమె చేతిలో గరిటె తీసుకుని లోపలకు వెళ్లి గరిటెడు కాఫీపొడి తెచ్చి యిచ్చాడు.

"భవానీ లేదా బాబూ!" లేదని తెలిసి అడిగినట్టు అనిపించింది శంకరానికి.

"మీక్కావలసింది కాఫీ పొడేగా" అన్నాడు ఇహ వెళ్ళండి అన్నట్టు.

"అవుననుకో" అంటూ ఆమె వెళ్ళిపోయింది.

భవాని ఆటో చేసుకుని నేరుగా సెంట్రల్ స్టేషన్‌కి వచ్చింది. రాజ

షం(డికి టిక్కెట్ తీసుకుంది. రైలు అప్పుడే ప్లాట్‌ఫారం మీదికి వస్తూండ టం చేత ఖాళీగానే వుంది. ఆమెకు కిటికీ పక్కకు సీటు దొరికింది. పైన బెర్తు ఖాళీగావుంది దానిమీద దుప్పటి పరిచి, పెట్టె, తలగడ పెటింది. కిటికీ మీద చేతులు ఆనుక్కొని బయటకు చూస్తోంది పాప ఆమె ఒడిలో తల పెట్టుకుని పడుకుని వుంది.

"ఎల్లుండి సర్కారుకి నేను స్టేషన్‌కి వస్తాన్లే. మీ ఆవిడ పాప వస్తు న్నారు సామాను అదీ వుంటుందిగా" అంటూ ఓ స్నేహితుడు మరో స్నేహితు డికి వీడ్కోలు చెబుతున్నాడు.

ఆమాట విన్నది భవానీ. "అవును ఆస్నేహితుడులాగే ఆమె భర్తకూడా ఆమెను వెతుక్కుంటూ రావాలి" అను కుంది

ఆస్నేహితుడి చేతిలో మొగలిపువ్వు, మరో చేతిలో స్వీట్స్ ప్యాకెట్ ఆమె చూసింది తనకి మొగలిపువ్వుఅంటే ఇష్టం ఆయన పట్టుకువస్తారు తనను బతిమాలతారు- తప్పయి పోయింది క్షమించమంటారు. నేను క్షమించను, ఎన్నిసార్లు క్షమించడం? అంటూ తన నిర్ణయం తనలోనే చెప్పుకుంది. బండి కదలబోతూంటే, ఓ ప్లీడరుగారూ, ఓ నెల్లూరు రెడ్డిగారూ ఎక్కారు.

"మీకేం బెంగ అక్కర్లేదు రెడ్డి గారూ మీ అమ్మాయికేసు నెగ్గడం ఖాయం. భర్తసంపాదనలో సగం ఇప్పి స్తాను. పైగా మీ మనవరాలు పెళ్ళికి గాను కొంత డబ్బు తీసుకుని దాన్ని బ్యాంకిలో- ఆ పిల్ల మైనారిటీ తీరే వరకూ వేయిస్తాను- జడ్జిగారు కూడా చాలా మంచివాడు ఆయనకి యమ తిరుగుళ్లు తిరిగే మగాళ్ళంటే అసహ్యం ఆయన దేముడు దైవభక్తి వున్నవాడు. ప్రతి శుక్రవారం కరుమారియమ్మ గుడికి వెళ్తాడు- ఎప్పుడూ అమ్మవార్ల గుడికే వెళ్తాడుగాని- శివాలయాలకీ విష్ణుఆలయాలకీ వెళ్ళడు. ఆడవాళ్ళంటే ఆయనకి అభిమానం" అంటూ ప్లీడరు గారు రెడ్డిగారికి ధైర్యం చెబుతున్నాడు. ఈమాట వింటున్న భవానికి ఆ కేసు తన కేసులాంటిదే అనిపించింది. ఆ అమ్మాయిలాగే ఆమెకూడా ఎందుకు కోర్టుకు వెళ్ళకూడదూ? భర్తనించి విడా కులు ఎందుకు పొందకూడదూ?.... తనూ, తనకూతురూ, తన మహిళా మండలి చాలు. వుద్యోగం చేయాల్సిన ఆవసరం లేదు. మహిళామండలికి గౌరవ అధ్యక్షురాలిగా వుండమని బతిమాలుతున్నారు. వాళ్ళిచ్చే రెండు వందలు చాలు. గౌరవానికి గౌరవం హోదాకి హోదా- సంపాదనకి సంపా దన అంతే-'నేనుమాత్రం ఆయన దగ్గ రకు వెళ్ళను' అనుకుంది.



రైలు నెల్లూరులో ఆగింది. మొగలి పువ్వుభక్తి, రెడ్డిగారు, ప్లీడరుగారూ దిగారు.

గబగబ ఒకావిడ వచ్చింది. లంఖిణిలా ఉంది కిటికీలోంచి సామాను అందుకుంది. అంతా సీటు కింద సర్ది భవానికి ఎదురుగా కూర్చుంది ఆమె పక్కన ఆమె తాలుకు ముగ్గురు ఆడపిల్లలు వచ్చి కూచున్నారు. వాళ్ళంతా 16,20 మధ్యలో వున్నారు. పెళ్ళిళ్లు కాలేదు. భవాని సీట్లోనే కూచుని జోగుతోంది. ఎదురుగా కూచున్న లంఖిణి ఆమెను పరీక్షగా చూసింది. భవానికి వయసు మళ్ళలేదు. ఎనిమిదేళ్ళ కూతురు, బొట్టులేదు, మెడలో మంగళసూత్రం లేదు-లంఖిణికి ఏదో ఆలోచన వచ్చింది, చాలా సానుభూతి కలిగింది.

"మేం గుడివాడ వెళ్తున్నాం మీరే వూరు వెళ్తారో? మొగం చూస్తే మీరు ఏదో కష్టంలో వున్నట్టున్నారు"

భవానీ ఆమెవంక చూసి తల వంచేసుకుంది. లంఖిణి మళ్లీ మొదలెట్టింది.

"చూడమ్మ మాది గుడివాడే పాటి మీద మా యిల్లు 'సీతాలక్ష్మి' అని అడిగితే, ఏ రిక్షావాడైనా తీసుకొస్తాడు. ఈళ్లు నా పిల్లలే సెలవలకి నెల్లూరొచ్చారు." అని పిల్లల్నికూడా పరిచయం చేసింది. చదువుతున్న విజయచిత్ర, జ్యోతిచిత్ర, సితారా పత్రికలు ముఖాలకి అడ్డుతీసి భవానీవంక చూశారు వాళ్ళు- ఓనవ్వు పడేశారు నమస్కారానికి బదులుగా. లంఖిణి వుపన్యాసం మళ్లీ సాగించింది.

"చూస్తే, నువ్వు దిగులుగా కనబడుతున్నావు కావాలంటే, మావూరు రామ్మా నా దగ్గరుందువుగాని - తల్లి లాంటిదాన్ని - నీకేలోటు రానీయను - ఈ ముగ్గురితోపాటు నువ్వు నాలుగు . ఇంకేంతా . నాలుగేళ్లు ఓపికపడితే, పిల్లచేతి కిందొస్తుంది. అప్పుడు నువ్వే నాలుగురికి దారి చూపిస్తావు తొందరేంలేదు మేం బెజవాడలో దిగుతాం నువ్వు బాగా ఆలోచించుకుని చెప్పు. ఇయాలేరాదు - ఎప్పుడైనా - సరే నీ ఇష్టం-సీతాలక్ష్మి అంటే గుడివాడలో ఏ రిక్షా వాడైనా తీసుకొస్తాడు. పడుకోమ్మ - పాపం నిద్దర్లేనట్టుంది పైన దుప్పటి ఎవర్దీ? నీదేనా? ..నే బెజవాడలో దిగిపోతా. అప్పుడు నువ్వు పడుకో-" అని లంఖిణి పైకెక్కి పడుకుంది. ఏదో పరధ్యానంగా వున్న భవాని-ఆమె మీ పట్టించుకోలేదు తన ఆలోచనల్లో తాను వుంది. కాస్సేపు జోగడం-మళ్లీ మెలకువ రావడం-ఇదీ వరస

రైలు ఒంగోలులో ఆగింది. ఓ పన్నాటి ఆవిడ ఎక్కింది.

"అమ్మాయ్! నువ్వు కాళ్లు బార చాపుకుంటే ఎలాగ తల్లి? ఇవతల మేమూ టిక్కట్టుకొన్నాం మేమూ మనుషులమే" అంది.

విజయ చిత్ర చదువుతున్న అమ్మాయి కాళ్లు ముడుచుకుంది. పన్నాటి మనిషి ఆమెపక్కన కూచుంది. ఎదురుగా భవానీని చూసింది.

'అడక్కూడదుగానీ - అవునూ.... - మీ వారు ఏం చేసేవారు? ..ఇవ్వాడు మీ పుట్టింట్లో వుంటున్నారా? అత్తింట్లోనా?" అని అడిగింది.

"నట్టేట్లో" అంది భవానీ విసుగ్గా

"ఏందీ అడకూతురు గదాని అదీగాలు-ఆ మాత్రాని అంత కోపమూ? మేమూ చూశాం సుమా మహా వాళ్ళని- నీ బతుకు నా బతుకలాగే తెల్లారింది గనుక అడిగాను" అంటూ కళ్ళజోడు తప్పించి, తన తెల్లచీర కొంగుతో కళ్ళనీళ్లు తుడుచుకుంటి వెంటనే అమ్మాయిల వైపు తిరిగి

"మీరెక్కడా అమ్మాయ్?" అంది

"గుడివాడ-"

"ఏం చదువుతున్నారో?"

"విజయచిత్ర, జ్యోతి చిత్ర, సితారా" అన్నారు ముగ్గురూ ఏక కంఠంతో.

"బాగుంది వరస పోనీ - ఏదో నాకు చెల్లెల్లా వున్నారుగదా అని అడిగాను బెజవాడలో నేను దిగిపోతాను. అంతవరకూ నోరు ముసుక్కూచోడం నా వల్ల కాదమ్మో? ఏదో ఆడవాళ్లం-

శ్రీ శ్రీ

తెలుగు కవితని
జలతారు పరదాల మాటున
జనాల్లోకి రానీయకండా
జనానాల్లో నిర్బంధిస్తే
మహార్వాటనంతా
మహా ప్రస్థానం రాస్తో
తూరుపుమీదో కాలూ
సూర్యుడిమీదో కాలూ
మోపాడు శ్రీ శ్రీ
తెల్లజండా కట్టిన
నెత్తురు కలమూపాడు శ్రీ శ్రీ
కలాన్ని కలానికేసి సంధించాడు
శ్రీకి శ్రీకి మధ్య
ఒక సారస్వత మహాయుగాన్ని
బంధించాడు

-తనికెళ్ళ భరణి

అందులోనూ తెలుగు వాళ్ళం ఉన్న తర్వాత, ఆ మాత్రం మాటా మంతీ లేకుండా ఎట్లా? ఆయన లేకపోబట్టి గాని-ఆయనే వుంటే, నన్ను పరుపులు పెట్టెలో ఎక్కించేవారు. ఎప్పుడూ ఇద్దరుండే గదిలోనే వుండాలనే వారు. రైలుకదాల్లం భయం. తలుపు మూసేసి

ఒహాతే కబుర్లు-" అంటూ ఏడుపు మొదలెట్టింది.

'ఏడవకండి, అక్కయ్యగారూ రోజులు ఎప్పుడూ ఓలావుండవు" అంది జ్యోతిచిత్ర.

"నా తల్లే - నా అమ్మే- నువ్వు ఆ ఎదర సీట్లో కూదో అమ్మా-నే కాస్త పడు చాపుకుంటాను" అంది జ్యోతి చిత్ర ఎదర సీట్లోకి వెళ్ళింది. రైలు పోతూనేవుంది రైలు వేగాన్ని మించిన వేగంలో భవానీ ఆలోచనలా-పాప నిద్రపోతోంది. భవానికి నిద్రలేదు.

రైలు బెజవాడ చేరింది. లంఖిణీ అండ్ పార్టీ దిగారు.

"ఎల్లానమ్మ-సీతాలక్ష్మి- పాటిమీద గుడివాడలో ఏ రిక్షావాడైనా తీసుకొస్తాడు-" అని లంఖిణి కదిలింది. ఒంగోలు ఆవిడ మాత్రం, భవానీకేసి యెగాదిగా చూసి దిగింది.

భవానీకి ఆవిడ మొఖం, మెడ బోసిగా కనిపించాయి అప్పుడు గుర్తొచ్చింది తన మెడ ముఖం కూడా బోసిగా వున్నాయని, అందుకే ఆమె తనని వితంతువు అనుకున్నదని తోచింది పెట్టి తెరిచింది. దాంట్లోంచి మంగళ సూత్రం తీసి, మెడలో వేసుకుంది. కాని, ఆమె దగ్గర తిలకం లేదు. పక్కనున్న మరో ఆవిడని అడిగి తీసుకుంది. కుంకుమ పెట్టు



కుని కూచుంది. బెజవాడలో ఇంకో ఆవిడ ఎక్కింది.

"ఇది ఆడవాళ్ళ పెట్టెగాదూ? మగాళ్లు కూడా ఎక్కారేవిటీ?" అంది.

"అమ్మా! ఇదా ఆడవాళ్ళ పెట్టెకాదు. మగవాళ్ల పెట్టెకాదు - మనుషులపెట్టె - కాస్సేపు నన్నిలా వేలాడనీయండి - ఏలూరులో దిగిపోతాను. మా ఆవిడకి మాత్రం మీ పక్కన కాస్తచోటు యివ్వండి - అదసలేవట్టి మనిషి కూడా కాదు" అని బతిమాలాడు.

ఓ ఎన్.జీ.వో, ఆయన భార్యా. ఇద్దరు ఆడపిల్లలు మరో పిల్ల చంకలో. చేతిలోనే సంచితో ఆమె యెక్కింది

"ఏమండీ! పిల్లల్తో కల్సి మొత్తం పనిమిది శాల్తీలు లెక్కచూడండి"- ఆజ్ఞాపించింది.

"లెక్క చూశాం నువ్వెళ్ళి పిన్నిగారి పక్కన కూచో" అని విసుక్కున్నాడు.

విజయవాడ పిన్నిగారు భవానీని చూస్తూ, కాస్త అటు జరిగింది.

"ఏం వుద్యోగమో?" అంది - భవానీని. భవానీ ఏమీ మాట్లాడలేదు.

"ఆడది బయటికెళ్లే రోజులు కావు. మాయదారోళ్లు మెళ్లో పుస్తెలే తెంపుకు పోతున్నారు. పాపం! చూడండి - ఈవిడ అదృష్టం బాగుంది. ఓ దిక్క తెంపుకుపోయినా, రెండోది మిగిల్చాడు" అంది. భవానీకి చురక తగిలింది. అసలు తన మంగళ

సూత్రాన్ని తెంపింది యెవరు? దానికి కారణం ఎవరు? తను కదూ? తనలో ఏదో బాధ. అంతలోనే మళ్ళీ ఏదో గర్వం. నెల్లూరు. ప్లీడరుగారి మాటలు గుర్తొచ్చాయి. అంతలోనే ధైర్యం. రాజమండ్రి చేరింది రైలు.

అక్కయ్య వచ్చి ఆమెకు స్వాగతం చెబుతుంది అనుకుంది భవానీ. ఆమె రాలేదు. బావ రాలేదు. వాళ్ళ అబ్బాయీ రాలేదు. ఇంకా పూర్తిగా తెల్లవారలేదు. అందుచేతనే వాళ్ళు రాలేదేమో

"అమ్మా! కూలీ!" అంటూ కూలీ లోపలకు వచ్చాడు.

"ఆ పెట్టి, తలగడ దుప్పటీ" అంది భవానీ. నిద్రపోతున్న పాపను తాను ఎత్తుకుని కదిలింది.

"అమ్మా! లాడ్జీగాని ఎల్తారేంటి?" అన్నాడు కూలీ.

"అక్కర్లేదు ఈ బెంచీ మీదపెట్టు చాలు" అంది భవానీ.

దుప్పటీ పరచి, తలగడ దాని పక్కన పెట్టి వెళ్ళాడు కూలీ.

పాపను పడుకోబెట్టి కూలీని పంపించి భవానీ. తానూ బెంచీమీద కూచుంది.

బావ క్యాంపుకి వెళితే, రఘు అయినా రావాలి. వాడూ రాలేదు. టెలిగ్రాం అందలేదా? ఒకవేళ తానే వాళ్ళింటికి వెళ్ళిపోతే? ఇల్లుమారారు కొత్త యెడ్రసు తాను తెచ్చుకోలేదు పోనీ బస్సెక్కి అమ్మగారివూరు వెళ్ళిపోతే? ఏదీ యిదమిద్ధంగా తేల్చుకోలేక అలాగే బెంచీ మీద కూచుని ఓవర్ బ్రిడ్జి మెట్ల వైపు చూస్తోంది. వచ్చేజనం పోయే జనం ఆ జనంలో రఘులేడు బావ లేడు అక్కయ్యా లేదు ఆమెకు మాత్రం ఏమీ పాలు పోవడం లేదు.

గతరాత్రి రైలుప్రయాణం, దాంట్లో జనం వాళ్ళమాటలూ గుర్తొచ్చాయి. ప్లీడర్ని దావా పెట్టివెయ్యడమా? కేసులో తాను నెగ్గినా సంఘంలో గౌరవం ఏమిటి?

సాహిత్యం

ఈ సాహిత్యపు పూల మొక్క-
మంత్రులూ, ఆఫీసర్లూ
పోసిన నీళ్ళతో-
ఏపుగా ఎదిగింది!
ఇది ఏనాడైతే అందంగా
పూలు పూయడం ప్రారంభించిందో-
ఆనాటినుండీ-
తుమ్మెదలూ, తేనెటీగలూ,
పస్తులుండడం ప్రారంభించాయి!

ఒరియా మూలం- భగవత్ప్రసాద్ రథ్

అనువాదం - జ్యోత్స్న

గుడివాడ లంభిణీ మాటలు గుర్తొచ్చాయి. ఆడది ఒంటరిగా బతకలేదా? గౌరవంగా ఒతికే మార్గంలేదా?

తాను తొందర పడిందా? మళ్ళీభర్త దగ్గరకు వెళ్ళిపోతే? మొగలిపువ్వు భర్త భార్యకోసం వెళ్ళినట్టు పోసీ భర్తకోసం తాను వెళ్ళితే " నో నో నేవెళ్ళను" అనుకుంది.

"అమ్మా లాడ్జింగ్‌కి రిక్షా"

"ఎవరూ వచ్చినట్టులేదు- ఎక్కడికెళ్తారమ్మా" అన్నాడు ఇందాకటి కూలీ.

""అదే ఆలోచిస్తున్నా" అంది భవానీ

"దయచేసి వినండి. హూపురానించి మదరాస్ వెళ్ళే స్పెషల్‌రైలు ఒకటో ప్లాట్ నెంబరు ఫామ్‌మీద సిద్ధముగా వున్నది" అని ప్రకటన వినబడింది

"ఏమ్మా సామాను తెస్తా బయట రిక్షా కుదిర్చి పెడతా."

"వుండెహే- లాడ్జింగికి వస్తారు."

"నువ్వుండెహే-"

'అసలెక్కడికెళ్లాలమ్మా?' 'అన్నాడు ఇందాకటి కూలీ

"మెద్రాస్" అంది భవానీ

"మెద్రాస్‌నించే గదమ్మా వచ్చారు" అన్నాడు కూలీ

"అవును వచ్చిందీ మెద్రాస్‌నించే వెళ్ళేదీ మెద్రాసే" అంది భవానీ ఏదో నిర్ణయంతో